మల్లాపురం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆకునూరి మురళి

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

కేటీదొడ్డి, నవంబర్ 1 : ప్రభుత్వ బడిలోనే పిల్లల బంగారు భవిష్యత్‌కు పునాది పడుతుందని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడికి పంచాలని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో శుక్రవారం గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను పనుల్లో పెడితే చాలా నష్టం జరుగుతుందన్నారు. దయచేసి పిల్లల తల్లిదండ్రులు పనులకు పంపకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో విద్యా కమిషన్ సలహాదారు వెంకట్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ హంపయ్య, ఎంఈవో వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాగుంట వెంకన్నకు పట్టువస్త్రాలు సమర్పణ

పాగుంట వెంకన్నకు పట్టవస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హన్మంతు

కేటీదొడ్డి, నవంబర్ 1 : దీపావళి ముందు రోజు నుంచి మొదలయ్యే పాగుంట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ కుర్వహన్మంతు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జంబు రామన్‌గౌడ్, గడ్డం కృష్ణారెడ్డి, చక్రధర్‌రావు, రాజశేఖర్, రామకృష్ణనాయుడు, రఘుకుమార్‌శెట్టి, ఆంజనేయులు, గోపి, నవీన్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, యుగందర్‌గౌడ్, వెంకన్‌గౌడ్, టీచర్ గోవిందు, హరిప్రసాద్‌గౌడ్, రాజేశ్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కేటీదొడ్డి, నవంబర్ 1 : మండల కేంద్రానికి చెందిన ఉరుకుందు గుడిసె షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హన్మంతు, మాజీ సర్పంచు ఉరుకుందు తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

గద్వాల రూరల్, నవంబర్ 1: జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన వీరన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.లక్ష ఎల్‌వోసీని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వెంకట్రాములు, దౌలన్న తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే

రేవల్లి, నవంబర్ 1 : మండలంలోని కేశంపేట గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి రూ.1.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు కాగా వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి గురువారం బాధితురాలి కుమారుడు వెంకటయ్యకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాడాల పర్వతాలు, సురేశ్‌గౌడ్, నాగిరెడ్డి, వెంకటయ్యగౌడ్, నర్సింహ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెద్దమందడి, నవంబర్ 1: మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు పెంటన్నయాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడగుంటపల్లికి చెందిన శ్రీనివాసులు రూ.60వేలు, జంగమాయిపల్లికి చెందిన రాములు రూ.38వేలు, ముందరితండాకు చెందిన రత్నమ్మ రూ.60వేలు, మోజర్ల వినోద్ రూ.23వేలు మంజూరయ్యాయని, ఈ చెక్కులను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోట్ల రవి, నందిమల్ల యాదయ్య, కదిరి రాములు, కృష్ణ, జానకిరాములు, రాఘవేంద్రారెడ్డి, వెంకటేశ్, గట్టు , రాజు ఉన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, నవంబర్ 1: మండలంలోని దావత్కాన్‌పల్లి తండాకు చెందిన సుల్తాని, రాంబాబు నాయక్‌లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం మాజీ జెడ్పీటీసీ కేతేపల్లి రవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మాట్లాడుతూ సుల్తానికి రూ.25వేలు, రాంబాబుకు రూ.14వేలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రోశయ్య, రాజవర్ధన్‌నాయుడు, నాగరాజు, అశోక్‌నాయుడు, సుధాకర్, రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబ ఆలయంలో చండీహోమం

అయిజ, నవంబర్ 1 : ఐదో శక్తిపీఠమైన జోగుళాంబ అమ్మవారి ఆలయంలో చండీ హోమం నిర్వహించారు. శుక్రవారం దీపావళిని పురస్కరించుకుని జోగుళాంబ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య చండీ హోమం వైభవంగా నిర్వహించారు. సామూహిక చండీ హోమంలో 176 మంది భక్తులు పాల్గొన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా జోగుళాంబ అమ్మవారి ఆలయ ప్రధాన గోపురం ఎదుట మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో పండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జోగుళాంబ సన్నిధిలో డీఈవో

అయిజ, నవంబర్ 1 : అలంపూర్ పట్టణంలోని జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామిని జోగుళాంబ గద్వాల డీఈవో రవీందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జోగుళాంబ ఆలయంలో చండీ హోమం నిర్వహించగా, డీఈవో హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు బాలబ్రహ్మేశ్వరస్వామిని డీఈవో దర్శించుకొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అశోక్‌కుమార్, సీసీవో బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
కావలెను
★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్‌గా మహబూబ్‌నగర్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పని చేయుటకు M/F కావలెను. అర్హత 10th ఆపై. వయస్సు: 25 ఆపై . సంప్ర॥ సెల్: 9393055164.
MBNR NT-331513
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుటుంబాల సామాజిక , ఆర్థిక, విద్యాస్థితిగతుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల మున్సిపాలిటీలోని 20, 37వార్డులో ఈనెల 6 నుంచి చేపట్టనున్న ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రారంభానికి ముందు నవంబర్ 1 నుంచి 3వ తేదీల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి స్టిక్కర్ అంటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వార్డుకు వార్డు నెంబర్ ప్రకారం సర్వే బ్లాక్‌లు విధిగా ఉండాలన్నారు. ప్రతి బ్లాక్‌కు ఒక్కొక్క ఎన్యుమరేటర్, ప్రతి వార్డుకు ఒక నోడల్ అధికారి ఉంటారని ఆ అధికారి ఎన్యుమరేటర్లను పర్యవేక్షిస్తూ సర్వే సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఒక ఇంటికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అంతస్తులు ఉంటే ఆ ఇంటిని స్పష్టంగా మ్యాప్‌లో గుర్తించాలన్నారు. అలాగే ఇల్లు లేకపోతే లేదా కూలిపోయిన ఇల్లు ఉంటే ఆ ఇంటి స్థానంలో ఎర్రగుర్తుతో మ్యాప్‌లో మార్క్ చేయాలని సూచించారు. మున్సిపాలిటీలో జరిగే సర్వేలో అన్ని వాణిజ్య స్థలాలు, దుకాణాలు, వ్యాపార కేంద్రాలను మ్యాప్‌లో చేర్చాలన్నారు. ప్రతి ఇంటిని సర్వే కచ్చితంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఇంటింటి సర్వే నవంబర్ 6నుంచి 18 వరకు చేపడుతారని కలెక్టర్ చెప్పారు. సర్వే పూర్తైన తర్వాత 19 నుంచి 27వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులు తప్పులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ దశరథం, తాసీల్దార్ మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

మల్దకల్, నవంబర్ 1 : సర్వేకు ఎన్యుమరేటర్లు ఇంటింటి ప్రణాళికను క్షేత్రస్థాయిలో సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. మండలంలోని సద్దలోనిపల్లిలో శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు సర్వే ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సర్వే ముందు గ్రామంలో ప్రజలందరికీ తెలిసే విధంగా డప్పు వేయించాలన్నారు. ప్రజలు ఆధార్, పట్టా పాస్ బుక్, రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. 1 నుంచి 3వతేదీ వరకు గ్రామాల్లో ఇండ్ల జాబితాను సేకరించాలని ఇంటింటికీ స్టిక్కర్లు అతికించాలని సూచించారు. 2011 భారత గణాంక విభాగం సర్వేలోని లే అవుట్, ఈ మ్యాప్ ఆధారంగా ప్రతి ఇంటి వివరాలను పకడ్బందీగా సేకరించాలని పేర్కొన్నారు. ఒకే ఇంట్లో ఒకటి కంటే ఎక్కువ కుటుంబాలు ఉంటే వాటిని బై-1, బై2, బై3 వంటి లేబులింగ్ విధానం ద్వారా వేర్వేరుగా నమోదు చేయాలని ఆదేశించారు. లేబులింగ్ మ్యాప్‌లో స్థితి అలాగే ఉంచాలన్నారు. కొత్తగా నిర్మించిన ఇండ్లు, కూలిన ఇండ్లు ఉంటే ఈ వివరాలను మ్యాప్‌లో సరిచేయాలని ఆదేశించారు. హౌసింగ్ లిస్ట్ అయిన ప్రతి ఇంటికీ స్టికర్ వేయాలన్నారు. 6 నుంచి 18 వ తేదీ వరకు ఇంటింటి సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. సర్వే పూర్తయ్యాక 19 నుంచి 27వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎన్యుమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధి సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సద్దలోనిపల్లిలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

పకడ్బందీగా జాబితాను సిద్ధం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 1: కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్ బ్లాక్‌లను ఏర్పాలు చేసుకొని కుటుంబ జాబితాలను పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని తాసీల్దార్లు, ఎంపీడీవోలు, గణాంకాల అభివృద్ధి అధికారులతో కుటుంబ సర్వేపై వెబ్ కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 6న ప్రారంభమయ్యే సర్వేను విజయవంతం చేయాలని, అందుకు ముందస్తు ప్రణాళికలు పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. 2011జనాభా లెక్కల ప్రకారం రూపొందించిన ఎన్యుమరేటర్ బ్లాక్‌ల ఆధారంగా ప్రస్తుతం పెరిగిన కుటుంబాలతో కొత్త ఎన్యుమరేటర్ బ్లాక్‌లను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణంగా నిర్దిష్ట మ్యాప్‌ను తయారు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 4లోగా కుటుంబాల జాబితాను సిద్ధం చేసుకోవాలని సర్వేకు అవసరమైన అన్ని మెటిరియల్‌ను క్షేత్రస్థాయికి పంపించామని తెలిపారు. సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లు, సీపీవో భూపాల్ రెడ్డి, ఎంపీడీవోలు, తాసీల్దార్లు ఉన్నారు.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఫిర్యాదుల స్వీకరణ..

వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక , రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఆధ్వర్యంలో ఈనెల 8న ఉమ్మడి మహబూబ్‌నగర్ కలెక్రేట్‌లో ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల జిల్లా ప్రజలు బీసీ కమిషన్ చైర్మన్, బృంద సభ్యులకు నమోదు కానీ, సంఘాల ప్రతినిధులు, రిజర్వేషన్ల దామాషా వాదనలను, సలహాలు, అభిప్రాయాలను, ఆక్షేపణలు తెలియజేయాలని సూచించారు. వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను రాత పూర్వకంగా బీసీ కమిషన్ ముందు వెల్లడించవచ్చని తెలిపారు. వివరాలకు http://www telangana.gov.in లో పరిశీలించాలని సూచించారు.

బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

మదనాపురం, నవంబర్ 1: కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండలంలోని వడ్డె వాట గ్రామం, మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో పర్యటించి ఎన్యుమరేటర్లు బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. అనరంతరం కొత్తకోట శివా రులోని అచల గురు యోగా ఆశ్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కామన్ హాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జెడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చెన్నమ్మ, మున్సిపల్ కమిషనర్, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌లో పడి వ్యక్తి మృతి

గోపాల్‌పేట, నవంబర్ 1 : చెక్ డ్యామ్‌లో పడి వ్యక్తి మృతి చెందడంతో పండుగ పూట విషాదం చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన బూతుకూరు విష్ణు (28), బూతుకూరు శ్రీను కలిసి బుధవారం మద్యం తాగి బైక్‌పై మధ్యాహ్నం బుద్ధారం గండి వద్దకు చేరుకున్నారు. మద్యం మత్తులో వారు అక్కడ ఉన్న చెక్ డ్యామ్‌లో ఈత కొట్టేందుకు నీటిలో దూకారు. విష్ణు నీట మునగగా శ్రీను బయటకు వచ్చాడు. ఇది గమనించిన అక్కడున్నవారు గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రాత్రి చీకటయ్యే వరకు నీటిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఫలితం లేకపోవడంతో గురువారం ఉదయం గ్రామస్తులు, రెస్క్యూ టీం సహాయంతో బోట్ వేసుకొని వెతుకగా, విష్ణు మృత దేహం లభించింది. పంచనామా నిర్వహించిన పోలీసులు, మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య హారిక ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

హుండీలో నగదు చోరీ

గట్టు, నవంబర్ 1 : స్థానిక వీరభద్రస్వామి గుడిలో పట్టపగలే చోరీ జరిగింది. దీపావళి పండుగ సందర్భంగా గురువారం సాయంత్రం ఓ భక్తురాలు పూజ కోసం ఆలయానికి వెళ్లింది. ఈ సమయంలో హుండీ కింది భాగంలో రేకుకు ఉన్న తాళం పగులగొట్టి ఉండడాన్ని ఆమె గమనించింది. వెంటనే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం ఇచ్చింది. భక్తులు, కమిటీ సభ్యులు ఆలయానికి వెళ్లిచూడగా హుండీలో నగదు చోరీ అయిన విషయాన్ని వారు గుర్తించారు. హుండీలో రూ.10వేలకు పైగా నగదు ఉన్నట్లు భావిస్తున్నారు. చోరీకి సంబంధించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

వనపర్తి టౌన్, నంబర్ 1: జిల్లాకేంద్రంలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతిచెందిన ఘటన చోటు చేసుకున్నది. సీఐ కృష్ణ కథనం ప్రకారం జిల్లా కేంద్రంలోని ప్యాటగడ్డకు చెందిన వీరపాగ రాములు రెండు రోజుల కిందట కూలీ పనికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చిందన్నారు. చిట్యాల సమీపంలోని ఖాళీ ప్లాట్‌ల్లో మృతదేహం పడి ఉందని పట్టణ ఎస్సై హరిప్రసాద్‌కు సమాచారం రాగా ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించామని, గతంలో నమోదు చేసిన కేసు ఆధారంగా కుటుంబ సభ్యులు ఎల్లమ్మకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి రాములుగా గుర్తించారన్నారు. పూర్వపరాలను పరిశీలించి కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించామని తెలిపారు. ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని చెప్పారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

కేటీదొడ్డి, నవంబర్ 1 : షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధమైన ఘటన మండలకేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఉరుకుందు, సుజాత అనే దంపతులు వారి పిల్లలతో కలిసి గుడిసెలో నివాసం ఉండేవారు. ఎప్పటిలాగే రాత్రి గుడిసెలో ఉండగా షార్ట్ సర్క్యూట్‌తో గుడిసెకు నిప్పంచుకోగా పిల్లలను తీసుకొని భయంగా బయట వచ్చారు. దీంతో గుడిసె పూర్తిగా కాలిపోయింది. గుడిసెలో సీడ్, కమర్షియల్ సీడ్ పత్తి కూడా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉదారతను చాటుకున్న ఎస్సై శ్రీనివాసులు

కట్టు బట్టలతో బయటపడిన కుటుంబానికి కేటీదొడ్డి ఎస్సై శ్రీనివాసులు నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డున పడిన కుటుంబానికి ప్రతిఒక్కరూ చేతనైనా సాయం చేయాలని కోరారు.

ఆలయానికి సీసీ కెమెరాల వితరణ

గట్టు, నవంబర్ 1 : గట్టు అంబాభవాని ఆలయానికి గట్టుకు చెందిన మల్లికార్జున్ అశోక్ నాలుగు సీసీ కెమెరాలను వితరణ చేశారు. కాగా దాత అశోక్‌కుమార్ దంపతులను ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు కేపీ అంబూసా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం సన్మానించారు.

నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

మల్దకల్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న అఖిల పక్ష నాయకులు

మల్దకల్, నవంబర్ 1 : మైనర్ రాజేశ్వరి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల మండల అధ్యక్షుడు శేఖర్, అఖిల పక్ష కమిటీ సభ్యుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు డిమాండ్ చేశారు. ముందుగా బీఆర్ఎస్ నాయకులు మండలంలోని బిజ్వారం గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని గురువారం రాత్రి బస్టాండ్ సమీపంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలిక మృతికి కారకులైన బండ్ల రాజశేఖర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని, అలాగే మల్దకల్ ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాలిక మృతి చెందిన ఇన్ని రోజులు గడిచినా నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. రెండు మూడు రోజుల్లో అరెస్టు చేయకపోతే నియోజకవర్గంలో పెద్దఎత్తున అన్ని పార్టీ సహకారంతో నిరసన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సింహా, మోనేశ్, తిరుమల్ నాయుడు, చిట్టెం కిష్టన్న, బలిగేర సునంద, ప్రభుదాస్, దళిత సంఘం అధ్యక్షుడు వెంకటన్న, గంగన్న పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

గట్టు, నవంబర్ 1 : మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన రాజేశ్వరి మృతికి కారకుడైన బండ్ల రాజశేఖర్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ కృష్ణ డిమాండ్ చేశారు. ఆమె మృతికి నివాళిగా మండల కేంద్రం అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొతులు వెలిగి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రాజేశ్వరి మృతదేహానికి రీ పోస్ట్‌మార్టం, బాధ్యుడిపై కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. ఈఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇమ్మానియేల్, ముక్కెరన్న, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రాజ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజ్, తిరుమలేశ్, వడ్డెర సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

గద్వాల రూరల్, నవంబర్ 1: ఇటీవల బిజ్వారం గ్రామానికి చెందిన రాజేశ్వరి మృతికి కారకులైన బండ్ల రాజశేఖర్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మైనర్ బాలిక మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో మహిళా పోలీసు లేకుండా విచారణ చేయడం నేరమని వెంటనే సంబంధిత ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాధవ్, గోపాల్, రంగస్వామి నర్సింహా పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో రాజేశ్వరికి నివాళి

అయిజ, నవంబర్ 1 : బాలిక రాజేశ్వరి మృతికి కారకులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు డి మాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఉత్తనూర్‌లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాలిక చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. బాలిక రాజేశ్వరి అత్మహత్యకు కారణమైన బండ్ల రా జశేఖర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్, ప్రజా, కులసంఘాలు, బీఆర్ ఎస్, బీజేపీ, బహుజన రాజ్య సమితి నాయకులు పాల్గొన్నా రు.

కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

ఇటింటి కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ సంగ్వార్

- అదనపు కలెక్టర్ సంచిత్ సంగ్వార్

పాన్‌గల్, నవంబర్ 1: ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ సంగ్వార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం, బహుదూర్‌గూడెం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సర్వేను పారదర్శకంగా అన్ని వివరాలు ఉండేలా, తప్పులేకుండా చూడాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కోరారు. సర్వేకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ధరణి పాస్‌బుక్ తదితర వివరాల నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోపాల్‌రావు, ఎంపీవో రఘురాములు, డిప్యూటీ తాసిల్దార్ అశోక్‌నాయుడు, రెవెన్యూ అధికారి మహేశ్‌నాయుడు ఉన్నారు.

ఘనంగా దీపావళి సంబురాలు

ప్రిన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదపిల్లలకు దీపావళి కిట్స్ పంపిణీ చేస్తున్న న్యాయవాది వరలక్ష్మి

నెట్‌వర్క్ నమస్తే తెల